# నగ్న సుందరి ★

రచన:
"మహేశ్ కుమార్"

"ఏయ్ రిక్షా!" అంటూ కేకవేసాడు. అప్పుడే రైలు నుండి దిగిన జగన్ చేతిలోని సూట్‌కేస్ వూపుతూ.

"అయ్యా! విడకండి పోనివ్వాలి" అంటూ ఓ రిక్షావాడు ఆగి "ఎక్కండి" అన్నాడు. జగన్ రిక్షా ఎక్కి "మంచి 'రెష్టింగ్ రూమ్'కు తీసుకు వెళ్లు" అన్నాడు.

"అలాగే అండీ" అంటూ మెయిన్ రోడ్‌వేపు పోనిచ్చి "బృంద్ విహార్" దగ్గర "దిగండి బాబూ" అన్నాడు.

జగన్ దిగాడు. బిల్డింగ్ వేపు చూసి ఫర్వా లేదనుకున్నాడు. జేబులోంచి ఎని దణాల నాణెం తీసి రిక్షావాడిచే తుల్లోకి గిరవాటు వేసాడు. చెమట బిందువులు తుడుచుకొని, అర్థ రూపాయి జేబులో వేసుకున్నాడు రిక్షా వాడు. సూటుకేసుతో కౌంటర్ దగ్గఱకు వెళ్లి "రూము కావాలండీ" అన్నాషు.

"ఎన్ని రోజులికి"

"సరిగ్గా చెప్పలేను. వారం రోజులపైనే వుంటాను లెండి."

"సరే. మీ అడ్రసు" నోటుబుక్కు తెరచాడు కౌంటర్. ఎడ్రస్ చెప్పాడు జగన్. కౌంటర్ మరో బుక్కు తెరచి, ఏ రూము కాలిగా వుందో చూసాడు.

"బాయ్! వీరిని అప్‌స్టెయిర్సులోని 12 వ రూమ్‌కు తీసుకు వెళ్లు" అంటూ తాళంచెవి యిచ్చాడు.

బోయ్ పన్నెండో రూము తాళం తీసి, లోపట అంతా శుభ్రంగా వుందో లేదో చూశాడు. "రండి సార్" అనగానే, వెంటవున్న జగన్ లోపలికి వచ్చి, సూట్ కేసును టేబుల్‌పై పెట్టి, బట్టలు విప్పుకో సాగాడు. బోయ్ పైకి వచ్చే శాడు.

రోడ్డు మీద జరుగుతున్న లారీల, చప్పుళ్ళతో జగన్‌కి 2 గంటలకే తెలివొచ్చింది. బాత్ రూమ్‌కి పోయి మొహం కడుక్కొని రూమ్ కొచ్చి కాలింగ్ బెల్ నొక్కాడు. బోయ్ వచ్చాడు. కాఫీ టిఫిన్ పట్రమన్నాడు.

జగన్ డ్రెస్సు వేసుకున్నాడు. ఇంతలో కాఫీ టిఫిన్ తయారయింది. టేబిల్ ముందు కూర్చుని టిఫిన్ తినసాగాడు.

ఇంతలో బేండు వాయిద్యాలు గ్రేండుగా మ్రోగుతూ రోడ్డు మీద ఏదో ఎడ్వర్‌టైజ్ మెంటు పోతోంది. ఏమిటి సమాచార మనుకొని క్రిందకు చూసాడు జగన్. వెంటనే అతని కళ్ళు విచిత్రంగా మెరిసాయి. కారణం— ఆ ఎడ్వర్‌టైజ్ మెంటు ఓడేన్సు ప్రోగ్రాం. వాల్ పోష్టర్ గ్రాండ్‌గా వుంది. మనిషి ఇంకెలా వుంటుందో ఇమేజిన్ చేసుకొసాగాడు జగన్. బోయ్ కూడ చూసి, "ఇదా" అన్నాడు.

"ఎవిట్రా" అడిగాడు జగన్

"అదాండీ. డాన్స్ ప్రోగ్రామ్. మాఘన మయింది లెండి" అంటూ ఏవేవో చెప్పు కొంటూ పోబోయేడు.

"అది కాదురా. నువ్వు చూసావేంటి?"

"అబ్బె! నే ఎలా అండీ చూస్తా. అణా పతకగాణ్ణి. అందరూ అనుకుంటే విన్నా."

"ఓహో....అయితే నువ్వు చూడలేదన్న మాట"

"అవునండి....అయినా మీ క్కావలిసొస్తే క్రింద పేపరుంది తెమ్మంటారా" అంటూ క్రిందికి పోబోయెడు.

"వద్దులే" అంటూ వాడ్ని ఆపేసాడు జగన్. ఏదో ఆలోచిస్తూనే కాఫీ కానిచ్చాడు.

"పోతాను సార్" అంటూ కాఫీ కప్పులతో కదలి పోయాడు బోయ్. శుభ్రంగా బిబ్ క్రీమ్‌తో తల దువ్వుకొని, కొత్త మేకప్పుయి, రూమ్‌కు తాళం వేసి క్రిందకు దిగి కౌంటర్ దగ్గఱకు వెళ్లి ఆగాడు. అతడు పలకరించాడు.

"అన్ని సౌకర్యాలూ సరిగ్గా కుదిరాయా అండీ"

"ఓ ఫర్వాలేదు లెండి." ఇంతలో అతని దృష్టి టేబిల్ మీద నున్న పేపర్ మీద పడింది. "ఏమిటండీ అదీ" అంటూ ఓ పేపరు తీసాడు.

ఆకర్షణీయమైన ఓ డేన్సర్ బొమ్మమంచి ఫోజులో వుంది. ఆ నాడుకూడ ఎమ్యూజి మెంటు పార్కులో ప్రోగ్రామ్ వుంది. పది, ఎనిమిది, అయిదు టిక్కెట్లు, "ఫర్వాలేదు" అనుకొంటూ పేపరుతో రూమ్ చేరాడు.

సాయంకాల మయింది. జగన్ గాబర్డిన్ ఫాంటు, షార్కుస్కిన్ బ్లౌజు వేసుకొన్నాడు. గోధుమ రంగు స్వెట్టరు తొడుక్కున్నాడు. రూమ్‌కు తాళం వేసి క్రిందకు దిగాడు.

క్రింద బోర్డుమీద వున్న నర్తకి బొమ్మ చాల ఎట్రాక్టబుల్‌గా వుంది. రిక్షా ఎక్కి తిన్నగా ఎమ్యూజిమెంటు పార్కుకు వెళ్లాడు.

ఎమ్యూజిమెంటు పార్కు రంగు రంగుల విద్యుద్దీపాలతో శోభాయమానంగా వెలుగు తోంది. థియేటర్ ముందు మాలిని - నర్తకి తాలుకు వివిధ చిత్రవర్ణంబుల బోర్డులు వున్నాయి. స్టూడెంట్సు, ఆఫీసర్సు, వుద్యోగస్తులు, నీటైన డ్రస్సులతో నాజూకుగా నిలబడి పార్కుకు వస్తున్న అమ్మాయిలని, మిగతా పరిసర ప్రాంతాలని తమ చూపులతో నింపి వేస్తున్నారు.

టైము ఏడున్నర అయింది. దూరంగా ఓ మూలన నిలబడి, సిగరెట్ కాలుస్తూ నిలబడి వున్నాడు జగన్.

ఇంతలో బెల్ మ్రోగింది. బుకింగ్ తెరిచారు. ప్రేక్షకులు గుంపులు గుంపులుగా అక్కడకు పరిగెట్టారు. చేతిలో వున్న సిగరెట్టు నేల పారవేసి, జగన్ కూడ ఆ గుంపులో దూరాడు.

ఇరవై నిమిషాలుసేపు ప్రయాసపడి ఒక చేత్తో బరువెక్కిన పర్సు, మరో చేత్తో పది రూపాయిల టిక్కెట్టు తెచ్చుకొన్నారు. పర్సు జేబులో పెట్టి, ప్రక్కకు వెళ్లి నలిగిన డ్రెస్సు సర్దుకుని తనలో తానే నవ్వుకుని థియేటర్ లోనికి ప్రవేశించాడు. నీలి రంగు మెర్క్యురీ లైట్ల కాంతిలో అతని "టికెట్ నెంబర్ సీట్" గుర్తించడానికి కొద్దిగా శ్రమ కలిగింది. తీరికగా జేబులోంచి సిగరెట్ పెట్టె తీస్తూ, సీటులో కూర్చున్నాడు.

ఇంతలో లైట్లు ఆరిపోయాయి. "ఎరుపూ, నీలమూ" కలిసినరంగు స్టేజి మీద కనపడింది. తెరతొలిగి పోయింది.

దేవలోక వైభవం చూపిస్తూ అందమైన సెట్సుత్ నిండిపోయింది స్టేజి. మధ్యగా ఒక పూలశయ్య అమర్చబడివుంది. 'పురూరవుడు' రంగం మీదకు వచ్చాడు....చేతిలో చిక్కి తప్పించుకొని పోయిన వూర్వశిని పిలవ సాగాడు.

ఇంతలో దూరంనుండి సన్నని గొంతుక వినిపిస్తోంది. గాలిలో తేలిపోయేటట్లుగా నడుస్తూ వూర్వశి వస్తోంది. తల మీద ముడి వేసుకొని, పూలు చుట్టూ కట్టుకొంది. జాకెట్ వేసుకోలేదు. తెల్లని, సన్నని నెల్లానుచీర, క్రిందనించి మోకాళ్ళు, మీదనుండి భుజాలు కనిపించేటట్టుగా కట్టుకొంది. మెడలో సన్నని

గొలుసు మాత్రం వుంది. చీర ఒంటికి వదులుగా అతుక్కొని వుంది.

హాలంతా నిశ్శబ్దంగా వుంది....ఫ్లెడ్‌లైట్స్ మారాయి....పసుప్పచ్చని రంగు ప్రసరింపబడింది. ఆమె అందం ఇప్పుడు ప్రతీ ప్రేక్షకుడూ చూడ గలుగుతున్నాడు. వయ్యారంతో నడిచినప్పుడు,కదిలే గుండ్ర,నున్నని భుజాలు, వుబికినవక్షోజాలూ, బలమైన, మృదువైన తొడలు మరీ 'ట్రాన్స్పరెంటు'గా వున్న నైలాను చీరనుండి కనబడుతున్నాయి.

పూర్వశి నాట్యం చేయడం మొదలెట్టింది. మాటి మాటికి మృదువైన నైలాన్ చీర జారుతూ, ఎగురుతూ తిప్పలు పడుతూ—ంది.... జనులు ఈలలు చప్పట్లు చరిచారు....నాట్యం చేస్తూనే గిరగిర తిరిగి పూల శయ్యమీద పడవలసిన ఘట్టం అది.

లైట్ల కాంతి చాలవరకు తగ్గించబడింది. పూర్వశి గిరగిర తిరుగుతో శయ్యమీద వాలింది. జనులు వుద్రేకం పట్టలేక డబ్బులు, స్టేజి మీదకు విసిరారు! వెంటనే తెరపడింది హాలులో లైట్లు వెలిగాయి....ప్రేక్షకులు గొల్లు మంటూ లేచారు.

జగన్ కూడ లేచాడు. చాలా మంది పెద్ద వాళ్ళు ఆమెకు అభినందనలు తెలపడానికి ఆమె మేకప్పు రూముకు వెళ్లబోగా, అక్కడ వున్న ఓలావుపాటి ఆసామీ వారిని వారిస్తూ "రేపు రేపు ఆమె కిప్పుడు తీరిక లేదు" అంటూ వారిని వెళ్లగొట్టాడు. జగన్ మాత్రం అక్కడ్నించి కదల్లేదు. కొంతసేపయిన తర్వాత అతడు కాస్త దర్జాగ ఆమె గదికి వెళ్ళాడు, మళ్ళీ లావుపాటి ఆసామి అడ్డగించాడు. 'సారీ, నేనామె బంధుని....ఎంతో దూరం నుంచి వచ్చాను అర్జెంటుగా మాట్లాడిపోవాలి' అన్నాడు.

"లాభం లేదండీ" అన్నాడు లావుపాటి ఆసామీ

"సారీ....సర్ అర్జెంటు అంటూ ఆయన చెప్పేది వినకుండా లోనికి దూరాడు.

గది మూలనున్న మేకప్పు టేబిల్‌వద్ద కూర్చొని ముఖానికి పౌడర్ అద్దుకొంటుంది డాన్సర్ మాలిని. మెల్లగా తలుపు మూశాడు జగన్.

ఉలిక్కిపడి వెనక్కి తిరిగి చూసింది.

"ఎవరు ?" అంది

"మీరు చాలా అద్భుతంగా నాట్యం చేశారు. అభినందనలు"

"ధన్యవాదాలు" సింపుల్‌గా అని అయితే అన్నట్టు ముఖం పెట్టి చిరాకు చూపించింది.

"చూడండీ! నాట్యం అంటే నేను చెవి కోసుకుంటాను. అందులోనూ మీలాంటి అందమైన ఆడవాళ్ళ నాట్యం అంటేనా—అన్నాహారాలు అవసరం లేదు. మీ నాట్యం నిన్న చూశాను. ఇవాళ చూశాను నాలో అవ్యాజమైన కళాభిమానం, అంతులేని అనురాగం.... అదే....అదే అభిమానం పొరలు కొచ్చింది. మాలినీ....ఇలా అని ఆమె మొహం వైపు ఒకసారి చూశాడు జగన్.

మాలిని మాట్లాడలేదు.

"మిస్. మాలినీ....బాగా ఆలోచించు! అభిమానాన్ని, అనురాగాన్ని, చంపుకొని, సిగ్గుం లజ్జను విడిచేస్తూ, ఇలా నీ అందాన్ని డబ్బుకు ప్రదర్శిస్తూ జీవితాన్ని గడుపుకోవడం ఎన్నాళ్ళు? నీకు స్వతంత్ర జీవితంపై ఆశ లేదూ? సంసారిలా భర్తతో కాపురం చేస్తూ జీవితాన్నిఆరుకాయలు మూడుపువ్వులుగా చేసుకోవడం ఇష్టం లేదా ? చెప్పు మాలినీ....నలుగురిలోను తలెత్తుకు బ్రతుకుదాం! సంఘంలో చీడపురుగని భావించే నిన్ను అదే సంఘం నిన్ను గౌరవిస్తుంది—నీ మాటకు ఒక విలువ నిస్తుంది. నీవు చనిన తర్వాత కన్నీళ్ళు కార్చే వారెంతమంది వున్నారో ఆలోచించావా....నీ వాళ్ళనుకొవాళ్ళు....నిన్ను అందాల రాశిగా, ఆదర్శదేవిగా....సౌందర్య దేవతగా భావించే వాళ్ళంతా, రేపు నీ అందం క్షీణిస్తే, నిన్ను ఆదరిస్తారా ? కనీసం—కన్నెత్తయినా చూస్తారా అని....ఆలోచించు మాలిని! నాకూ ఎవరు లేరు. మనం ఇద్దరం...."అంటూ ఆపివేశాడు జగన్.

కన్నీళ్ళు కార్చుతూ జరిగిన తన కథ అంతటినీ జ్ఞప్తికి తెచ్చుకొంది.తన తల్లి ఎవరో దిక్కులేనిది. తనని ఓరైల్వే స్టేషన్‌లో కని వదిలేసింది. అప్పుడీ థియేటర్ అధిపతి తనని తీసుకొచ్చి పెంచాడు. కాని యేం లాభం ? తన జీవితాన్ని ఈ విధంగా నడుపుతున్నాడు. అవును.... తనకూ తీయని దాంపత్య జీవనం చేయాలని వుంది....తనకీ డాన్సింగ్ పనిపై రోత జనిస్తోంది....డబ్బుకు శరీరాన్ని అమ్ముకోవల్సి వస్తోంది.

జగన్ స్పీచ్ బాగా పనిచేసింది....మాలిని వుద్రేకంతో జగన్ కాళ్ళమీద పడి "ఏమండీ! చీకటిలో వున్న నాకు దివ్యజ్యోతి చూపించారు. చక్కని మార్గం చెప్పారు. కాని నన్ను తోడునీడగా ఆదుకొనేవా ళ్ళెవరున్నారు."

జగన్ ఆమెను లేవనెత్తి, "చూడు మాలినీ నే మొదటే చెప్పానుగా....అన్నిటికీ నే వున్నానుగా....మనిద్దరం కలిసి పెళ్లి చేసుకొందాం, యేం ?" అన్నాడు.

"పెళ్ళా, మా మావయ్య చూస్తేనో"అమాకంగా అడిగింది.

"మావయ్యా....ఓహో! ఆ లావుపాటి ఆయనా! చూడు మాలినీ! ఈ అనంతకోటి బ్రహ్మాండంలో లెక్కలేనన్ని వుపాయాలు. మద్రాసు పారిపోదాం.

"ఏమో, అన్నిటికీ మిమ్మల్నే నమ్ముకున్నాను" అంటూ ఆనందాతిశయంతో అతని మీద వాలిపోయింది మాలిని.

మర్నాడు తన నగలు, డబ్బు హేండ్ బేగ్‌లో అమర్చింది. పైన ఏదో రాసుకొంటున్నాడు ఆమె మావయ్య.

ఇంతలో "మాలినీ...."అంటూ కేకవేస్తూ వచ్చాడు జగన్,

"మళ్ళీ తయారయ్యావా" అన్నాడు ముసలాయన.

"చూడండి! మా అమ్మగారు రైలుస్టేషన్ దగ్గఱ వుంది....కనుక ఒక్క రెండు నిమషాలు మాలిని రైలుస్టేషన్‌కు పంపించండి"

"లాభం లేదు, వెళ్లు వెళ్లు" అంటూ కసిరి గొట్టాడు ముసలాయన.

మరి రెండు ప్రార్థనా వాక్యాలను అప్ప చెప్పాడు జగన్.

"పోనీలే మావయ్యా! ఒకసారి వెళ్లొస్తాను. ముసలావిడ ఎంత ఇదవుతుందో పాపం!". అంటూ సమర్థించింది.

ఇక ఒప్పుకోక తప్పింది కాదు ముసలాయనకి "సరే, వున్నపాటున రావాలి సుమా" అన్నాడు.

"సరే" అంటూ మాలిని, అతనికి నమస్కరించి, జగన్ వెంట బయల్దేరింది ఒక రిక్షాలో

రిక్షా రైలుస్టేషన్ చేరింది. స్టేషలో మద్రాస్ మెయిల్ సిద్ధంగా వుంది.

రెండు టిక్కెట్లు తీసుకొని వచ్చాడు జగన్ ఒక పెట్టెలో ఎక్కి కూచున్నారు. రైలు కదలి పోయింది.

జగన్ మాలిని లిద్దరూ హొటల్ "ఓషియానిక్"లో దిగారు. చేతినిండా డబ్బు, హొటల్లో శుభ్రమైన భోజనం, ప్రక్కనే మెరీనా బీచ్‌లో షికార్లు, కులాసాగా గడిచి పోతోంది.

ఒకనాడు సాయంకాలం ఆరు గంటల ప్రాంతంలో జగన్ మాలిని లిద్దరూ ఒక మూల కూచుని వున్నారు. బీచి నిర్మానుష్యంగా వుంది.

"మాలినీ...." అన్నాడు బాధగా జగన్.

"యేం...." అంది మెల్లగా మాలిని.

"రోజు రోజుకి ఎంత మధన పెడ్తున్నావ్ మాలినీ"—మాలిని కళ్ళు ముద్దు పెట్టుకుంటూ అన్నాడు.

"అబ్బా!....మీరు మాత్రం" అతనిని పెనవేసుకొంటూ అంది.

అరగంట గడిచిందిరూముకు బయల్దేరారు.

దారిలో అంది మాలిని—"ఏవండీ! వున్న డబ్బు, నగలూ, అన్నీ అయిపోయాయి"

"ఆఁ! అయిపోయాయా?" అప్రశ్రుతి పలికింది.

"అవును" అంది.

"రేపు వుద్యోగంలో చేరుతాలే! పద" అంటూ లోపలికి వెళ్లాడు జగన్....అతని ననుసరించింది మాలిని

రాత్రి గడిచిపోయింది.

తెల్లవారిన తర్వాత, డ్రస్సు వేసుకొని టి. నగర్ వేపు పయనమయ్యాడు జగన్,

తొమ్మిది గంటలయింది.

ఇంతలో "జగ్గుభయ్యా!" అంటూ ఓ ఆయన లోపలికి వచ్చాడు.

"లేరండి" అంటూ సమాధాన మిచ్చింది మాలిని.

అవిడ్ని చూడగానే కళ్ళు జిగేల్ మన్నాయి! ఆ వచ్చిన రాజారెడ్డి ఆమెవేపు ఎగా దిగా చూడడం మొదలు పెట్టాడు.

ఇదేమిట్రా ఈయనిలా చూస్తాడేం అనుకొంది ఆమె.

ఇంతలో రాజా రెడ్డి కుర్చీలో కూర్చుంటూ "చూడండే మీకేమీ అభ్యంతరం లేకపోతే వారు వచ్చినదాక వుంటా. రెండు మేగజయిన్సు పడేయండి" అన్నాడు.

పోనీ ఆయనగారి ఫ్రెండు కదా అని రెండు పత్రికలు తీసుకొచ్చి ఇవ్వబోయింది.

మేగజయిన్సు అందుకొంటూనే చేయి పట్టుకొన్నాడు రాజారెడ్డి.

అప్పటికి ఆయన సంగతి పూర్తిగా అర్థ మయింది ఆమెకు. చటాలున చెయ్యి వెనక్కి లాగుకొంది.

లేచి నిలబడ్డాడు రాజా రెడ్డి....సినిమా విలన్‌లా 'అహఁ' అంటూ నవ్వాడు

బెదిరిన లేడిలా పరుగెత్తింది మాలిని.

ఒక్క వుదుటున ఆమెను ఆలింగనం చేసుకుని ముద్దు పెట్టడానికి పెదిమలు తడుపుకున్నాడు ముందుకు వంగుతూ.

కోపంతో, అసహ్యంతో కంపిస్తూ అతని చేతిని కొరికి వేసింది మాలిని.

"అబ్బా!" అంటూ వదిలివేశాడు. చేపలా జారిపోయింది ఆమె.

అయినా విడలేదు రాజారెడ్డి....పారిపోతున్న ఆమె చీరచెంగు పట్టి వెనక్కి లాగాడు. దగ్గరగా అదుముకొని, మొహం మీద మొహం చేర్చి బరువుగా ఆమెను ముద్దు పెట్టుకొన్నాడు రాజారెడ్డి....'చీ' అంటూ ఆమె విడిపించుకోబోయింది.



కాని యేం లాభం? ఆమె అబల....అతడు బలశాలి! నాలుగు గోడల మధ్య—రెడ్డికి లొంగింది.

రెడ్డి వెళ్లిపోయాడు. జీవచ్ఛవంలా, కన్నీరు కారుస్తూ పరుపు మీద అలానే పడివుంది మాలిని.

ఇంతలో గబగబ పరిగెత్తుకుంటూ, గాభరాగా వచ్చాడు జగన్. అతనికి చెమట పట్టింది. ఏదో భయం మొహంలో తోస్తుంది.

వెంటనే లేచి సర్దుకొంది మాలిని.

"వచ్చారా" అంది జీరగొంతుకతో.

"ఆఁ" అంటూనే జగన్ కిటికి దగ్గరకు పరిగెత్తాడు. కిటికీ తెరిచాడు. క్రింద రోడ్డంతా ప్రశాంతంగా వుంది.

"అమ్మయ్య!" అంటూ వూపిరి పీల్చుకున్నాడు

అక్కడ వున్న మంచం మీద, చతికిల పడి, జేబులో వున్న పర్సును తీసాడు....పర్సుతో బాటు పదునైన చిన్న కత్తెర కూడ కింద పడింది. అతనివంక ఆశ్చర్యంతో చూసింది మాలిని. అప్పటికిగాని తెలియదు—ఆమెకు, జగన్ చేసే వుద్యోగం?

జగన్ మాత్రం ఇదేమీ గమనించకుండా హుషారుగా పర్సును విప్పాడు. అయిదువందల రూపాయిల నోట్లు, కొన్ని చిల్లరనోట్లు రాలాయి. ఫర్వాలేదులే అనుకున్నాడు....తృప్తిగా నవ్వుకొన్నాడు.

కాని మాలినికి అది బాధ కలిగించింది— అత నిటువంటి పనులు చేస్తాడని తెలిసే సరికి! ఆమె హృదయం జరిగిన సంగతితో తీవ్రంగా కుమిలిపోతుంది. జగన్‌ని క్షమాపణ కోరుదామా అన్న వుద్దేశంతో వుంది ఆమె.

జగన్ ఆనందంతో "మాలినీ.... మరో పదీ, పన్నెండు రోజుల వరకూ ఫర్వాలేదులే. ఇవి పెట్టెలో వుంచు" అంటూ నోట్లు ఆమె చేతి కిచ్చాడు.

"ఏవండీ!" అంది మెల్లగా.

"ఏం? అన్నాడు జగన్.

"చూడండీ! మీకు అన్నీ తెలుసు కదా. ఇటువంటి నీచమైన వృత్తి ఎందుకు చేస్తారు? జేబుదొంగలా ఘరానాగా బ్రతికేకంటే ఇంకే దయినా కష్టపడి పనిచేస్తే సుఖంగా జీవించ వచ్చు కదండి" అంది గాద్గదికంగా.... అంత కంటె ఇంకే ముంటుంది? కొండంత తప్పు తన దగ్గరే వుంది.

"మాలినీ అన్నాడు జగన్. "ఈ మద్రాసు మహా నగరంలో అందరూ మోన గాళ్ళే! అందరూ ధనవంతులే! ఎందరి నోళ్ళు కొట్టి గాని, ఎందరి ఇల్లు కూల్చిగాని వీరింత ధన వంతులయారో ఆలోచించావా? నిత్యమూ పట్టు పరుపుమీద పడతితో పవ్వళించేవా డొకడు. చూడు మాలినీ! చెప్పు. ఈ రెండిటికీ భేదాలు ఎలా వచ్చాయో తెలుసా?"

"కాదు మాలినీ! కాదు. అన్నీ మానవుడు కల్పించుకున్నవే.... బ్రతకడం చేత కాని వాళ్ళన్న మాటలు ఇవి. నీతి, నిజాయితీగా బ్రతకాలంటారే—అలానే బ్రతికితే ఈ ధన వంతులంతా ఈ ఇళ్ళను, బంగారాలను, నగ లను పొందేవారేనా? ప్రతీవారూ మోసం చేసే బ్రతుకుతున్నారు. పాలవాడు పాలల్లో నీళ్ళు కలుపుతాడు, హోటల్లో తినే అన్నంలో నున్నపు నీళ్ళు, మంటిబెడ్డలు కలుపుతారు, వడ్డీనారులు వడ్డీలు—చక్రవడ్డీలు కడ్తారు. మరికొందరు నాటకాలు, రెండు మూడు పాట లతో సినిమాలూ చూపి డబ్బు దోచు కుంటారు. చందాలు వేసి జేబులో వేసు కుంటారు. కొందరు 'బ్లాక్ మెయిల్' చేస్తూ జీవిస్తారు. మరికొందరు వారి మీదా, వీరిమీద, సినిమా యాక్టర్ల మీద వున్నవీలేనివీ కల్పించి రెండు పేజీలు ముద్రించి డబ్బు చేసుకుంటారు. కొందరు 'ధాపర్సుల్లా', కొందరు 'ఖూనీకోరుల్లా' కొందరు ఖత్రా ఖుల్లా బ్రతుకుతున్నారు. అందరిదీ తప్పే! కాని ప్రభుత్వం అందరినీ శిక్షించదు. బలహీనుల్ని, చేతకాని వాళ్ళని, డబ్బులేనివాళ్ళని, కొద్దిగా నేరం చేసాతంటే, కొండంత శిక్ష విధిస్తారు. అదే డబ్బుగల వాళ్ళు, దేశనాయకుని ఖురఖా వేసుకొని ప్రభుత్వం పేరు చెప్పి లక్షలు,లక్షలు మాయం చేసినవాళ్ళని, డబ్బు, చదువు, డిగ్రీ మదంతో త్రాగి తందనాలాడి, భార్యను ఖూనీ చేసి, పడుపు కత్తెలతో కులుకులాడేవాళ్ళని, ఇంకా ఎన్నో ఘోరాలు చేసిన వాళ్ళని, ప్రభుత్వం విడి చేస్తుంది.... క్షమిస్తుంది. మాలినీ! 'జేబుదొంగ తనం' నిజంగా తప్పే, నీ విషయం కూడ తప్పే, చచ్చిన తర్వాత మనల్ని దేవుడు క్షమించలేడు.... నిజమే. కాని సంఘంలో ఒక వ్యక్తిగా వుండాలని, ఆయుస్సున్నంత వరకూ జీవనాధారానికి, ఆకలి, దప్పులను తీర్చుకోవ డానికి 'ఇది' వుపయోగిస్తుంది. ఇది ప్రభుత్వం కళ్ళపడదని కాదు! కాని మన నేర్పు మనం చూపిస్తూ వుంటాం" అంటూ మాలిని వేపు చూశాడు.

మాలిని ఏమీ మాట్లాడలేక పోయింది. అతని ధైర్యానికి ఆశ్చర్యపడింది.

మెల్లగా అతని మీద వాలి పరిహాసంగా— "మతి మరుపుగల మా మావయ్యాన మోన గించారా, పెద్ద, ఓ జంధువునంటూ" అంది.

"ఆయన్నే కాదు. నిన్ను కూడానూ" అంటూ మెల్లగా ఆమె బుగ్గమీద చిన్న దెబ్బ కొట్టాడు.

"పూ!" అంటూ, అతన్నిం కేమీ మాట్లాడనియకుండా, తన నోరుతోనూ అతని నోరు మూసేసింది మాలిని.

పది రోజులు ఏ గొడవలేకుండా జరిగి పోయాయి. ఒక రోజున వాళ్ళ రూము ప్రక్కనే ఓ శేర్ దిగాడు. అతడు నగల వర్తకుడని, నగలు బేరం చేయడానికి వచ్చాడని మాటల్లో తెలుసుకున్నాడు జగన్.

వెంటనే అతని బుర్రలో ఓ ఆలోచన మెదిలింది.

మాలినితో చెప్పాడు.

"వద్దండి! పట్టుపడితే ఇంకేమయినా వుందా. నా మాటలు వినండి" అంటూ ఎన్నో విధాల మొరపెట్టుకొంది. కాని వినలేదు జగన్.

"మాలినీ! ఇదే నా ఆఖరి దొంగతనం కావచ్చు. శుభ్రంగా ఏ పల్లెటూరో పోయి ఏదో చిన్న వ్యాపారం చేసుకొందాం" అంటూ పూర డించాడు.

ఆ రాత్రి గడిచింది—పది వేలు చేతిక చిక్కించుకున్నాడు జగన్.

తెల్లవారుఝామునే ఇద్దరూ—మాలినీ జగన్ లిద్దరూ పెట్టె బెడ్డింగు కట్టి, ఓ టాక్సీ ఎక్కారు. టాక్సీ తిన్నగా రైలుస్టేషన్ వైపు పోతుంది.

కాని విధివ్రాత! శేర్ రిపోర్టు చేయగా పోలీసువాన్ జగన్ మాలిని లిద్దరినీ వెతు క్కుంటూ వస్తోంది.

అల్లంత దూరంలోనే ఆపదను గుర్తించాడు జగన్.

వెంటనే డ్రైవర్‌తో అన్నాడు:

"నాన్ డ్రైవ్ పండ్రేన్ నీ పిన్నాలె వుక్కారు"

"సరి సార్" అంటూ డ్రైవర్ వెనక్కు వచ్చాడు.

డ్రైవర్ సీటులో కూర్చొని, డ్రైవ్ చేయడం మొదలు పెట్టాడు జగన్.

కాని శత్రువుల శూలాల్లా, పోలీసులవాన్ చుట్టు ముట్టాయి టాక్సీని. ఇక ఏం చేయలేక పోయాడు జగన్.

"కళ్ళు మూసుకో మాలినీ" అంటూ హెచ్చరిస్తూ, తాను కళ్ళు మూసుకుంటూ, ఆక్సిలేటర్‌ని గట్టిగా త్రొక్కాడు.

కారుని ప్రక్కకు కోసాడు.

అంతే! ఆ క్షణంలోనే, టాక్సీ ఫుట్‌పాత్ ఎక్కి తల క్రిందు లయింది.

అందరూ గుమి కూడారు. డ్రైవర్ కు ప్రాణా లున్నాయి.

పోలీసులు వచ్చారు శవాన్ని తీసుకు పోయారు.

"దిక్కులేని జీవాలు" అందరూ అను కున్నారు.

కాని ఒక బెజవాడ రసికమహాశయుడు మాలిని శవాన్ని—"అరె! నగ్న సుందరా! పాపం" అంటూ నోరు తెల్ల బెట్టాడు. ★

